www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
కర్నూలు | నంద్యాల
గురువారం | 30 మే 2024 పేజీలు 8

కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన

# అన్ని ఏర్పాట్లు పూర్తి

◆ జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి:** రాయలసీమ యూనివర్సిటీలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ హాల్ లో కౌంటింగ్ ప్రక్రియ కి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు. బుధవారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని కంట్రోల్ రూంలో స్ట్రాంగ్ రూమ్ లైవ్ ఫీడ్ ను పరిశీలించిన అనంతరం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలిసి ఈవిఎమ్ యంత్రాలను భద్రపరచిన ఇంజనీరింగ్, లైఫ్ సైన్స్, లైబ్రరీ బ్లాక్ లను, కౌంటింగ్ రూమ్ లను ఆమె

మిగతా 2లో

ఓట్ల లెక్కింపు...

# పకడ్బందీ ఏర్పాట్లు



స్ట్రాంగ్ రూంలకు అనుసంధానంగా కౌంటింగ్ కేంద్రాలలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జూన్ 4న నిర్వహించే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కిం ఫలితాల వెల్లడికి పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం పాణ్యం మండలం నెరవాడ గ్రామ సమీపంలోని ఆర్‌జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ ఫార్మశీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు అనుసంధానంగా కౌంటింగ్ కేంద్రాలలో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రచన సిద్ధం చేసి ఆ మేరకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి నియోజకవర్గానికి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక కౌంటింగ్ హాలు, పార్లమెంట్ సెగ్మెంట్‌కు ఒక కౌంటింగ్ హాల్ చొప్పున 12 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేకంగా మరొక కౌంటింగ్ హాలును కూడా సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి హాల్‌కు 14 టేబుల్ చొప్పున రౌండ్ల వారీగా అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలను వెల్లడిస్తామన్నారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 74 టేబుళ్లు, పోస్టల్ ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 22 టేబుళ్లు, పార్లమెంట్‌కు 17 టేబుళ్ల చొప్పున ప్రత్యేకంగా

మిగతా 2లో

తొలకరి వచ్చినా

## వేలాలకు నోచుకోని

# ఆలయ భూములు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి జిల్లాలో రైతులు తొలకరి ముందే వచ్చిందని సంతోషంగా సాగుకు సంసిద్ధం అవుతున్నారు. ఇది ఈ విధంగా ఉంటే దేవాదాయశాఖకు చెందిన ఆలయ భూములు మాత్రం సరైన సమయానికి వేలాలు జరపకపోవడంతో ఆదాయాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందేమోనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేలాలకు దేవాదాయ శాఖ సిబ్బందిని పర్యవేక్షక అధికారిగా ఎవరినో ఒకరిని నియమించాల్సి ఉంది. ఆలయ కార్యనిర్వాహణ

మిగతా 2లో

వేలానికి నోచుకోని ఆలయ భూమి





జీవితాన్ని మార్చే

ఆకు..

## బొప్పాయి

5లో

ఎరువుల దుకాణాలపై

వ్యవసాయ

అధికారులు

## దాడులు

వార్త 8లో

నేటి నుండి

కంబగిరి లక్ష్మీ నరసింహస్వామి

# కళ్యాణ మహోత్సవాలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కొలిచేవారికి కొంగుబంగారంగా పేరొందిన సంజామల మండలం పేరుసోముల గ్రామంలో వెలసిన శ్రీ కంబగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాలు నేటి నుండి జరుగనున్నట్లు ఆలయ నిర్వాహకుడు రాంమోహనస్వామి తెలిపారు. దినదిన అభివృద్ధి చెందుతూ భక్తుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న లక్ష్మీనరసింహస్వామి మహోత్సవాలు 30వ తేది నుండి 1వ తేది శనివారం వరకు అత్యంత వైభవంగా జరుగనున్నట్లు వారు తెలిపారు. 30వ తేది గురువారం సాయంత్రం 6 గంటల నుండి 1వ తేది శనివారం వరకు ఉడుము రూప శ్రీ కంబగిరి లక్ష్మీనరసింహస్వామికి అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. 30వ తేది స్వామి వారికి గోధూళి ముహూర్తం నందు పట్టు మట్టి సేకరణ, యాజమాన ఆజ్ఞ మహా కుంభస్థాపన ప్రథమ అర్చ్మి, నిత్య నిధి, పూర్ణాహుతి

మిగతా 2లో



శ్రీశైలంలో

# యువ పూజారి ఆత్మహత్య



**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :** శ్రీశైల దేవస్థానం పరిధిలో పౌరోహిత్యం చేసే ఆదోనికి చెందిన యువకుడు మఠంగారి మహేశ్(24) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం లింగాయత్ సత్రంలోని రూం నంబర్ 13లో ఆ యువకుడు ఉరివేసుకొని ఉండటాన్ని గమనించిన స్థానికులు శ్రీశైలం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కిందకు దించి మహేష్ కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య



### కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన

# అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ హాల్ లో లే అవుట్ ప్రకారం సిద్ధం చేసుకున్న టేబుల్ అరేంజ్మెంట్ లు, టేబలేషన్ కౌంటర్ లు, రిటర్నింగ్ అధికారి, అబ్జర్వర్ సిట్టింగ్ అరేంజ్మెంట్, పోస్టల్ బ్యాలెట్ టేబుల్స్, బోర్డ్ ల ఏర్పాట్లు బాగున్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కౌంటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన ఏసీలకు సంబంధించిన వైర్ లు బయటికి వచ్చాయని, ఈవిఎమ్ లు తీసుకొని వచ్చే సమయంలో సంబంధిత సిబ్బందికి వైర్ లు తగిలి సమస్య రావచ్చునని వాటిని ప్లాస్టర్ వేసి కార్పెట్ తో కవర్ చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి టేబుల్ వారిగా రిజల్ట్ ప్రింట్ చేసి ఏజెంట్ లకు ఇచ్చేందుకు గాను పెద్ద సైజులో ఉండే ఫోటో కాపీ మెషీన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వాటిని సీలింగ్ రూమ్ లో ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది అందరినీ కలెక్టరేట్ నుండి ఉదయం 5 గంటలకే బసులో ఎక్కించుకొని రాయలసీమ యూనివర్సిటీ కి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అందుకు గాను రిటర్నింగ్ అధికారులు నియోజకవర్గాల వారీగా ఎన్ని బస్సులు కావాలని చెప్పినట్లయితే సంబంధిత బస్సులు ఏర్పాటు చేయడంతో పాటు వాటి మీద నియోజకవర్గాల పేర్లను కూడా వేయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మెయిన్ ఎంట్రెన్స్ గేట్ నుండి కేవలం అబ్జర్వర్లు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మాత్రమే రావాలని మిగిలిన వారందరూ బాయ్స్ హాస్టల్ బ్యాక్ సైడ్ నుండి రావాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది ముందుగా మొబైల్ ఫోన్లను సంబంధిత డిపాజిట్ సెంటర్ లో డిపాజిట్



చేసి కౌంటింగ్ హాల్ లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, కౌంటింగ్ ఏజెంట్లకైతే మొబైల్ ఫోన్లు డిపాజిట్ చేయించడంతో పాటు ఏజెంట్ ఐడెంటిఫికేషన్ సెంటర్ లో వెరిఫికేషన్ పూర్తి చేసి కౌంటింగ్ హాల్ లోకి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. మొబైల్ డిపాజిట్ కౌంటర్ ల వద్ద సచివాలయం సిబ్బందికి విధులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మొబైల్ డిపాజిట్ కౌంటర్ లలో లైటింగ్ మరియు కూలర్ లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కౌంటింగ్ కి సంబంధించిన రిజర్వ్డ్ సిబ్బందిని లైబ్రరీ బ్లాక్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో కూర్చునే విధంగా 200 చైర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన రావు, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు... పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి జూన్ 4వ తేదీ సయంత్రం 5 నుంచి 6గంటల లోపల పూర్తవుతుందన్నారు. అన్ని స్ట్రాంగ్ రూంలకు సీసీ కెమెరాలతో కనెక్ట్ చేయబడి కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా 24/7 నిరంతరాయంగా పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ఏజంట్ల నియామకానికి 75శాతం పూర్తయిందన్నారు.

### నేటి నుండి కంబగిరి లక్ష్మీ నరసింహస్వామి

## కళ్యాణ మహోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)



దేవాలయ ప్రాంగణ దృశ్యం

వేద పఠనములు జరుగుతాయి అన్నారు. రాత్రి 9 గంటలకు బ్రహ్మంగారి చరిత్ర నాటక ప్రదర్శన, 31వ తేది యాగశాల ప్రవేశం, సంకల్పం నిత్య హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాతో పాటు మహబూబ్‌నగర్, గుంటూరు, విజయవాడ, కర్నాటక తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని భక్తులకు అన్ని రకాల వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆర్ ఐ ఓ గురువయ్య శేట్టి తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మొదటి సంవత్సరం పరీక్షలకు 8780 మంది హాజరు కావాల్సి ఉండగా 8344 హాజరయ్యారు. 436 మంది గైహాజరు అయ్యారని తెలిపారు. మధ్యాహ్నం ప్రారంభమైన ద్వితీయ సంవత్సరం పరీక్షకు 3076 హాజరు కావాల్సి ఉండగా 2919 మంది హాజరయ్యారని 157 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. కర్నూల్ లోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ఈ క్యాంపులో చూచిరాత రాస్తున్న ఒక విద్యార్థిని పట్టుకున్నట్లు తెలిపారు.

## జగనన్న కాలనీలో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఏర్పాటు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని పీకలబెట్టా గ్రామంలో జగనన్న గృహ నిర్మాణం పథకం కింద ఇళ్లు నిర్మించి కొన్న ప్రతి లబ్ధిదారుల ఇంటికి జలజీవన్ మిషన్ పథకం కింద మంచినీటి కొళాయి ఇవ్వడం జరిగిందని మండల ఆర్ డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ సాయికుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. అలాగే గ్రామంలో జగనన్న ఇళ్లు పథకం కింద మొత్తం 32మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని కాలనీలో పైపుఇనిర్మాణం పూర్తి చేశా మన్నారు. అలాగే ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఇవ్వడం జరుగుతుంద న్నారు. అలాగే గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా 40వేల లీటర్ల ఓ. హెచ్. ఆర్ .ట్యాంకు నిర్మాణం ఏర్పాటు చేయమని గ్రామసర్పంచ్ రాలు మూలింటిలక్ష్మి. మూలింటి మూకిరెడ్డి కోరగా ట్యాంకు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని. పైఅధికారులు అనుమతి వచ్చిన తరువాత ట్యాంకు నిర్మాణం పనులు చేపడతామని ఆయన వారికి హామీ ఇచ్చారు.

## డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ శిల్పకళ మందిరాలలో పనిచేస్తున్న క్రేన్ ఆపరేటర్లు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని పట్టణ రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆళ్లగడ్డ పట్టణంలోని శిల్ప కళామందిరాలలో పనిచేస్తున్న యువత, శిల్పకళాకారులకు బుధవారం సాయంత్రం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైలెన్సర్లు తీసివేసి శబ్దాలు చేస్తూ మోటార్ సైకిల్లను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

### తొలకరి వచ్చినా వేలాలకు నోచుకొని

## ఆలయ భూములు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు నెల రోజుల ముందు సంబంధిత అధికారికి లెటర్లు పెట్టుకున్నా సరైన సమయానికి నియమించిన దాఖలాలు లేవు. అలాగే దేవాదాయశాఖ కమిషనర్ కొషనీర్‌ను ఈ నెల 30 గడువు లోపే అప్‌లోడ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. వారం రోజుల్లోపు సిబ్బంది కొరతతో అప్‌లోడ్ చేయగలుగుతామా అని సందేహ ం వ్యక్తం చేస్తున్నారు. మరియు ఎన్నికల కోడ్, జిల్లా ఉన్నతాధికారుల సమావేశాలు, జూమ్ మీటింగ్‌లు ఈ విధంగా రోజుకు ఒకటి ఉండటంతో ఆలయ వేలాలకు ఆటంకం ఏర్పడుతుందని ఈవోలు అంటున్నారు. కర్నూలు జిల్లా ఆదోని ప్రాంతంలోని చిప్పగిరి, గోటేకల్లు, తదితర గ్రామాల్లో వివిధ



దుక్కికి సిద్ధమైన రైతు పొలం

కారణాలతో భూముల వేలాలు నిర్వహించలేదు. నంద్యాల జిల్లాలోని ఆళ్ళగడ్డ -1, ఆళ్ళగడ్డ - 2 పరిధిలో, నంద్యాలలోని కోటపాడు, గోస్పాడు, నందికొట్కూరు ప్రాంతాల్లో వేలాలు నిర్వహించలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన ఆలయాలకు చెందిన మాణ్యం భూములకు వేలాలు నిర్వహించేలాగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

### సైకో జగన్ పాలనకు

# చరమగీతం పాడబోతున్న రాష్ట్ర ప్రజలు

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** గడిచిన 5 సంవత్సరాల సైకో జగన్ అప్రజాస్వామిక పాలనకు జూన్ 4వ తేదీన రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడబోతున్నారని ముఖ్యమంత్రి పీఠాన్ని నారా చంద్రబాబునాయుడుకి అప్పగించబోతున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019లో కళ్లబొల్లి మాటలచెప్పి, రాష్ట్ర ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన సైకో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేయడమేకాకుండా రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా విస్మరించి, యువతను, రైతును, మహిళలను ఎన్నో ఇబ్బందుల పాలు చేశారని విమర్శించారు. అన్నపూర్ణలాంటి



ఆంధ్రరాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. ఇలాంటి దుర్మార్గమైన టువంటి పాలన భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎప్పుడూ చూడలేదనీ, తెలుగుదేశం, బి.జి.పి. జనసేన పార్టీల అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు ఓటింగు లో పాల్గొనేందుకు దేశ, విదేశాలలో ఉన్నటువంటి తెలుగు ప్రజానీకం తమ సొంత ప్రాంతాలకు వచ్చి ఓట్లు వేశారని అన్నారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో నడిపించగల సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందనీ, అందుకే తామంత ఓటుహక్కు వినియోగించుకొని రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి తమ వంతు భాగస్వాముల య్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బైలుప్పల షఫీయుల్లాకు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం ప్రధానం

**ఎమ్మిగనూరు టౌన్ , మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా మంగళవారం రాత్రి హైదరాబాద్ నగరం మండలి పిచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన మందిరంలో నందమూరి మోహనకృష్ణ, నందమూరి రూప, టీడీ జనార్ధన్, బిక్కీ కృష్ణలు ఎమ్మిగనూరు నివాసి రంగస్థల కళా సేవకులు బైలుప్పల షఫీయుల్లా కు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం శాలువా కప్పి మేమెంటో ప్రశంసా పత్రం ప్రధానం చేశారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ఉభయ తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించిన నిష్ణాతులకు పురస్కారాలు అందజేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ జాతీయ పురస్కారాల ప్రధానోత్సవానికి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి చంద్రకుమార్,ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ మాజీ కౌన్సిలర్ కొలకలూరి ఇనాక్, ప్రముఖ రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి ప్రముఖులు హాజరై ఎన్టీఆర్ జీవిత విశేషాలపై పుస్తకాలపై



సమీక్ష జరిపారు. అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించినటువంటి మహనీయుడు యుగపురుషుడు నందమూరి తారక రామారావు జీవితం యువ రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. 100 అడుగుల నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నామని నిర్వాహకులు టీడీ జనార్ధన్ బిక్కీ కృష్ణ పేర్కొన్నారు.

# కల్తీ పత్తి విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కల్తీ విత్తనాలు ఎక్కువ శాతం విక్రయిస్తున్నారని, అలాంటి వ్యాపారాలు నిర్వహిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ ఇంచార్జీ భాస్కర్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్షాలు రావడంతో రైతులు వ్యవసాయంపై దృష్టి సారించారు. ఇదే అదునుగా వ్యాపారులు గ్రామాల్లో కల్తీ విత్తనాలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కంపెనీల నుండి ఏజెంట్లను గ్రామీణ ప్రాంతాల్లో అమాయక రైతుల పొలం వద్దకెళ్ళి నాణ్యమైన విత్తనాలను చెప్పి కల్తీ విత్తనాలను అమ్ముతున్నారన్నారు. అలాంటి వారిపై వ్యవసాయ అధికారులు దాడులు నిర్వహించి కంపెనీలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో ఆదోనిని హెడ్ ఆఫీసుగా చేసుకొని రైతులకు కల్తీ విత్తనాలను అమ్ముతున్నారని, ఆ కంపెనీలపై, వాటిని విక్రయిస్తున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రాలయం లోని గ్రామాల్లో డీలర్లకు విత్తనాలు అమ్మే లైసెన్సు లేకపోయినప్పటికీ విత్తనాలను విక్రయిస్తున్నారని, అలాంటి వ్యాపారులపై వ్యవసాయ


మాట్లాడుతున్న సీపీఐ ఇంచార్జీ

అధికారులు దృష్టి సారించి దాడులు నిర్వహించాలన్నారు. రైతులకు నష్టం జరగకముందే అధికారులు వ్యాపారులపై చర్యలు చేపట్టాలన్నారు. గతంలో కూడా చాలామంది కల్తీ విత్తనాల వలన పెట్టుబడి రాక నష్టాల బాట పట్టారని ఆయన ఆరోపించారు. ఇలాంటి అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న విత్తనాలను విక్రయించే డీలర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుంకన్న, సోమన్న, రైతు సంఘం నాయకులు హనుమంతు, నల్లన్న, నరసింహులు పాల్గొన్నారు.

## నగరంలో కార్డెన్ సర్చ్ చేసిన పోలీసులు



**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ పురస్కరించుకొని కర్నూల్ నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీ, శరీరనగర్ నందు నాలుగో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరయ్య నేతృత్వంలో పోలీసులు కర్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాత నేరస్తులకు కౌన్సిలింగ్ చేశారు. ఈ సందర్భంగా నాలుగో పట్టణ సీఐ శంకరయ్య మాట్లాడుతూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన స్థానికులు వెంటనే పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. వికర్ సెక్షన్ కాలనీ షరీన్ నగర్ పరిసర ప్రాంతాలలో అనుమానితులు కనిపించిన సంబంధిత పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు కార్యక్రమంలో ఎస్సైలు మోహన్ కిషోర్ కుమార్ రెడ్డి, సునీల్ నాలుగో పట్టణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మానసిక, శారీరక ఎదుగుదల లేని పిల్లల కోసం

# జిల్లా సత్వర చికిత్స కేంద్రం ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ డా జి.సృజన

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులతో పాటు మానసిక, శారీరక ఎదుగుదలలేని పిల్లల కోసం జిల్లా సత్వర చికిత్స కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నేషనల్ హెల్త్ మిషన్ గ్రాంట్ కింద కోటి 6 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా సత్వర చికిత్స కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా జి.సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీస్క్) ద్వారా 0 నుండి 18 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలను హెల్త్ స్క్రీనింగ్ చేసి పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులతో పాటు మానసిక, శారీరక ఎదుగుదల లేని వారిని ముందుగా గుర్తించి సంబంధిత పిల్లలను జిల్లా సత్వర చికిత్స కేంద్రానికి రెఫర్ చేస్తే, జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో ఉండే వైద్యులు చిన్నారులను అక్కున చేర్చుకొని వారిని మాములు స్థితికి తీసుకువచ్చేందుకు వైద్య సేవలు అందించి, పిల్లల జీవన నాణ్యతను మెరుగుపరుస్తారని కలెక్టర్ తెలిపారు. పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులతో పాటు మానసిక, శారీరక ఎదుగుదల లేని సమస్యలను వెంటనే గుర్తిస్తే వాటిని త్వరగా నయం చేయడమే జిల్లా సత్వర



చికిత్స కేంద్రం యొక్క ముఖ్య లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. పుట్టుకతో వచ్చే సమస్యలు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతాయని, అలా పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులతో పాటు మానసిక, శారీరక సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారికి జిల్లా సత్వర చికిత్స కేంద్రం (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్) అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకట రంగారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ప్రవీణ్ కుమార్, ఆర్ బి ఎస్కే జిల్లా ప్రోగ్రామ్ అధికారి హేమలత, ఎపిఎంఎస్ఐడిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట కాల్వలను పూర్తి చేయాలి : ఎపి రైతు సంఘం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రాంత రైతులకు సాగునీటిని అందించేందుకు నిర్మించిన సిద్దాపురం ఎత్తిపోతల పథకం కింద పంటకాల్వ పనులను పూర్తి చేసి చివరి పొలాల వరకు సాగునీరందించేలా చూడాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు రాజశేఖర్, రమేష్, సుబ్బరాయుడు, రామచంద్రుడులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో రైతు సంఘాలను ఏర్పాటు చేసేందుకు మండల పరిధిలోని నల్వకాల్వ గ్రామంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ సిద్దాపురం చెరువు ద్వారా సాగునీరు చివరి పొలాలకు అందడం లేదని, ప్రతి పొలానికి అందేలా కాల్వలను ఏర్పాటు చేయాలని, కాల్వల ఏర్పాటులో ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచి సబ్సిడి ద్వారా అందించాలన్నారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని కొంతమంది నకిలీ మొక్కజొన్నల విత్తనాలను అధిక ధరలకు విక్రయించేందుకు కుట్రపన్నుతున్నారని


రైతులతో సభ్యత్వం చేయిస్తున్న ఎపిరైతు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు

అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో అవసరమైన విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, సాగునీరు, గిట్టుబాటు ధరల సాధన కోసం రైతులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. అందుకు ప్రతి గ్రామంలో రైతు సంఘం ఉండాలనే ఉద్దేశ్యంతోనే సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం నాయకులు రామ్‌నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## కర్ణాటక మద్యాన్ని ట్రాక్టర్‌తో తొక్కించిన పోలీసులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలించిన కర్ణాటక మద్యాన్ని ఏడు కేసులు నమోదు చేసుకొని కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం డిఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకొన్న కర్ణాటక మద్యం, నాటుసారాను 4,517, ఒరిజినల్ ఛాయస్ 406, డిలక్స్ విస్కీ, నాటు సారా ట్రాక్టర్లతో ధ్వంసం చేయించారు. దీని విలువ సుమారు రూ.3, 24, 864లు విలువ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, ఎవరైనా చట్టపరమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సిఐ ఎరిషావలి, మాధవరం ఎస్.ఐ కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.


కర్ణాటక మద్యాన్ని ట్రాక్టర్ ధ్వంసం చేస్తున్న పోలీసులు

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా అంతర్గత అధికారి



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల పట్టణంలోని ఎరువుల దుకాణాలను జిల్లా అంతర్గత తనిఖీ అధికారి ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు రామ మోహన్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ బిల్లును ,ఇన్వాయిస్ బిల్లులను తనిఖీ చేశారు. రైతులు విత్తనాలు కొన్న తరువాత తప్పకుండా తగిన రశీదు ఇవ్వాలని సూచించారు. స్క్వాడ్ వెంట అగ్రికల్చర్ ఆఫీసర్ కిరణ్ కుమార్ మరియు ఏఈఓ మధు పాల్గొన్నారు.

## వివాహం కాలేదని యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని బి.క్యాంప్ ప్రాంతానికి చెందిన బనవంత రఘు నాయక్ వయసు 27 సంవత్సరాలు వివాహం కాలేదని బుధవారం జీవితం పై విరక్తి చెంది సీలింగ్ ఫ్యాన్ కి చీర వేసుకొని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని మూడవ పట్టణ పోలీస్ తెలిపారు. మృతుని తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కర్నూల్ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ C.1 మురళీధర్ రెడ్డి అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఇలా ప్రయాణిస్తే జరగవా ప్రమాదాలు


ట్రాక్టర్ టాప్ పై ఐదు మంది కుర్చోని ప్రమాణిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రోడ్డు పై ప్రయాణించే వాహనాలలో ప్రయాణికులు కెపాసిటికి మించి ప్రయాణించడం పరిపాటిగా మారింది. దీంతో ప్రతి రోజు ఏదో ఒకచోట ప్రమాదాలు జర లగుతునే ఉన్నాయి. దీనికంతటికి కెపాసిటికి మించి ప్రయాణికులు ప్రయాణించడమే. అయితే బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ని ప్రధాన రాహదారి పై గ్రాసం తీస కెలుతున్న ట్రాక్టర్ డ్రైవర్ పై బాగాన ఉన్న చిన్న పాటి కడ్డీ ల పై ఐదు మంది కూర్చోని ప్రయాణించారు. ఈ దృశ్యం ప్రమాదానికి సంకేతంగా కనిపించింది. పోలీసులు, ఆర్టీఓ అదికారులు ప్రజలకు, రైతులకు ఈ లాంటి వాహనాలలో ప్రయాణించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలవాలని కేదార్‌నాథ్‌లో పూజలు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి గెలవాలని మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన పోలీ వీరేష్ కేదార్‌నాథ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాఘవేంద్రరెడ్డి ఖచ్చితంగా గెలుస్తాడనే నమ్మకంతో కేదార్‌నాథ్ ఆలయంలో రాఘవేంద్రరెడ్డి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడు ముందుంటాం

ఆదోని, మేజర్ న్యూస్ : సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడు ముందుంటామని ముఫ్తీ అసాద్దీన్ ఖాద్రీ, వార్డు కౌన్సిలర్ ఉస్మాన్ బాష, సీనియర్ జర్నలిస్టు హుసేన్‌లు పెన్సిళ్ళు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇస్లాం యొక్క గొప్ప తనాన్ని, నమాజ్‌లో ఏలా చేయాలనే విషయాలపై చర్చించారు. బుధవారం వేసవి సెలవులను పురస్కరించుకొని క్యాంపులో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు తమ వంతు సహాయంగా పెన్సిళ్లు, పంపిణీ చేశారు.

సూర్య
గురువారం | 30 మే 2024

# పాలిటెక్నిక్ విద్యతో ఉద్యోగావకాశాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఈఎస్‌సీ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం పాలిటెక్నిక్ విద్యతో ఉద్యోగ అవకాశాలను సాధించిన విజయాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రామకృష్ణ, ప్రత్యేక గౌరవ అధికారి నాగేశ్వరరావు, దివాకర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా పాలిటెక్నిక్ కళాశాలలోని వివిధ కోర్సులలో తృతీయ సంవత్సరం చదువుతూ 23 కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఉద్యోగ ఎంపికలో అర్హత సాధించిన 440మంది విద్యార్థులకు 484 నియామక పత్రాలను రామకృష్ణ, నాగేశ్వరరావు, దివాకర్‌లు అందజేశారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు చిన్న వయస్సులోనే ఉద్యోగాలు సంపాదించడం వల్ల త్వరగా కెరీర్‌లో స్థానాలకు చేరుకునే అవకాశం ఉందని చెప్పారు విద్యార్థులు ఇంకా చదువుకుని ఉద్యోగాలు పొందాలి కోరారు. రామకృష్ణరావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, విభాగాధిపతులు సురేష్‌బాబు, రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరాయుడు, రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.



ప్రాంగణ ఎంపికలో అర్హత సాధించిన వారికి నియామక పత్రాలను అందజేస్తున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణ

## పదో తరగతి సప్లమెంటరీ 2661 మంది గైర్హాజరు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో బుధవారం జరిగిన పదో తరగతి సప్లమెంటరీ పరీక్షకు 2661 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు కర్నూలు జిల్లా నుండి 11560 విద్యార్థిని, విద్యార్థులు నమోదు చేసుకున్నారు. వారిలో మొత్తం 8899 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు అవ్వగా 2661 మంది విద్యార్థిని, విద్యార్థులు గైర్హజరయ్యారు. ఈ పరీక్షలను పర్యవేక్షించడానికి జిల్లాలో జిల్లా విద్యశాఖాధికారి 2 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారని, ఫ్లయింగ్ స్క్వాడ్లు 6 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారని, సిట్టింగ్ స్క్వాడ్లు 26 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారని ఎటువంటి మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి శ్యాములు తెలిపారు.

### మదరసా విద్యార్థులకు

## బ్యాగులు, నోట్ పుస్తకాల పంపిణీ


ఎంపిజి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రిని అందకుంటున్న విద్యార్థులు

**దొర్నిపాడు, మేజర్ (ఆళ్లగడ్డ),న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని బృందావనం కాలనీ సమీపంలో ఉన్న చిస్టియా, సాబీరియా మదర్‌సాలోని పేద విద్యార్థులకు ఎంపిజి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్ పుస్తకాలు మరియు విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిజి స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సుజాత సెత్ ఆర్థిక సహాయంతో పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడం జరిగిందని నిర్వాహకులు షేక్ ఇమామ్ హుసేన్, మహమ్మద్ హుసేన్, తౌసిఫ్, అక్రమ్ హుసేన్, అబ్దుల్ కరీంలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించిన ఎంపిజి స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సుజాత సెత్‌ను విద్యార్థుల తరపున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుజాత సెత్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడం ఎంతో ఆనందంగా ఉందని రాబోయే కాలంలో కూడా తమ సహాయ సహకారాలు అందిస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఇమామ్ హుసేన్, మహమ్మద్ హుసేన్, తౌసిఫ్, అక్రమ్ హుసేన్, అబ్దుల్ కరీం, విద్యార్థులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికుల ఐక్యతే

## సమస్యల పరిష్కారానికి సరైన మార్గం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులు ఐక్యతగా కలసి మెలసి ఉండటం ద్వారా ప్రభుత్వంపై పోరాటాలు చేసి సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చునని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎపి మున్సిపల్ వర్క్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని అన్ని మున్సిపాలిటిలలోని కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా ఐక్యమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు సరైన రీతిలో స్పందించడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటిల్లోని కార్మికులంతా ప్రభుత్వాలపై వ్యతిరేకతతో ఉన్నారని, రాబోయే ప్రభుత్వమైన తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేని పక్షంలో ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు మున్సిపల్ కార్మికులంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని, అర్హులైన వారందరికి ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఇళ్ళను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కన్వీనర్ భాస్కర ఆచారి, కృష్ణ, విష్ణు, నాగన్న, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

### – మండల విద్యాశాఖాధికారులు అబ్దుల్ కరీం, రామచంద్రయ్య

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు 1. అబ్దుల్ కరీం, 2. రామచంద్రయ్య ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్ ఆశాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వండేటప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని వారన్నారు. మధ్యాహ్న భోజనంలో వండేటప్పుడు శుభ్రత పాటించాలని మెను తప్పనిసరిగా పాటించాలని వారన్నారు. అనంతరం ఆహారం వండటంలో పోషక విలువలపై మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవగాహన కల్పించారు. అనంతరం వంట ఏజెన్సీలకు వంటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి విచ్చేసి వంట ఏజెన్సీలకు బహుమతులు ప్రదానం చేశారు. బహుమతులను జెడ్‌పిహెచ్‌ఎస్ డబ్ల్యు కొత్తపల్లె, ఎంపీపీఎస్ మెయిన్ డబ్ల్యు గోవిందిన్నె, ఎంపిపీఎస్ రామచంద్రాపురం వంట ఏజెన్సీలకు వరుసగా మొదటి, రెండవ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత పాటించి మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని వంట ఏజెన్సీలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు 1. అబ్దుల్ కరీం, 2. రామచంద్రయ్య, మాస్టర్ ట్రైనర్ ఆశా కుమారి, ఎంపిడీవో సుబ్బారెడ్డి, కార్యాలయ సిబ్బంది ఇమామ్, సి.ఆర్.పిలు శివ, ఓబులేసు, అన్ని గ్రామాల వంట ఏజెన్సీ వారు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవోలు, ఎంపీడీవో

### నాటుసారా నియంత్రించడంతోనే

## గ్రామాల్లో ప్రశాంతత

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** నాటుసారా నియంత్రించడంతో గ్రామాల్లో ప్రశాంత వాతావరనం ఏర్పడుతుందని బనగానపల్లె సెబ్ సి.ఐ జోగేంద్ర తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని అవుకు, కొలిమిగుండ్ల, బనగానపల్లె మండలాల్లో సి.ఐ జోగేంద్ర తన సిబ్బందితో ఎప్పటికప్పుడు దాడులు చేస్తూ గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ వస్తున్నారు. మద్యం సేవించడం వల్ల పలువురు అనారోగ్య విషయాల గురించి ఆయన సవివరంగా వివరించారు. ఎన్నికల వేల ఎక్కడా కూడా ఘర్షణ వాతావరణానికి చోటివ్వకుండా ఎప్పటికప్పుడు గ్రామాల్లో నాటుసారా లేకుండా తనిఖీలు చేస్తున్నామన్నారు. త్వరలో ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న వేళ మరింత బాధ్యతాయుతంగా గ్రామాల్లో పనిచేసి నాటుసారా తయారీ దారులపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.


పాత్రికేయులతో మాట్లాడుతున్న సెబ్ సి.ఐ జోగేంద్ర

### చిన్నారులు వేసవి శిక్షణ శిబిరాలను

## సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా సెట్కూర్ సీఈవో పివి రమణ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు

**కర్నూలుస్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** చిన్నారులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సెట్కూర్ సీఈవో పివి రమణ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు లు అన్నారు. బుధవారం కర్నూల్ నగరంలోని అవుట్డోర్ స్టేడియం నందు బాస్కెట్ బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పి.వి.రమణ మాట్లాడుతూ చిన్నారులు తమలో దాగి ఉన్న ప్రతిభను మెరుగు పరుచుకునేందుకు వేసవి శిక్షణ శిబిరాలు దోహదపడతాయని అన్నారు. అనంతరం భూపతిరావు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలు జూన్ 12 తారీకు వరకు కొనసాగుతాయి అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన చొరవతో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ తేజ ఆధ్వర్యంలో 25 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను కెఎంసి పరిధిలో నిర్విరామంగా నిర్వహిస్తున్నామన్నారు. సమ్మర్ క్యాంప్ శిక్షకుడు షాష వాలి, సీనియర్ క్రీడాకారులు ముస్తహిర్ తదితరులు పాల్గొన్నారు.



### క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలి
### – శిక్షకులకు క్రీడా పరికర్‌లను అందజేత
### – డీఎస్డివో భూపతిర్‌వు

వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతి శిక్షకుడు వెలికి తీయాలని డిఎస్డివో భూపతిరావు వ్యాఖ్యానించారు. బుధవారం కర్నూల్ నగరంలోని అవుట్డోర్ స్టేడియం నందు వేసవి శిక్షణ శిబిరాల శిక్షకులకు కేఎంసి సహకారంతో క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడుతూ రాష్ట్రంలోవేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న ఏకైక జిల్లాగా కర్నూలు జిల్లా నిలిచిందన్నారు. కార్యక్రమంలో డీఎస్సీ సిబ్బంది చేసుకొని శేష పని, ఇర్ఫాన్, ఇమ్రాన్ , గంగాధర్ లు తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుకు 13 వేలు సహాయం

## ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న

**కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిది జర్నలిస్టులేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. ఈరోజు కర్నూలు నగరంలోని కలెక్టర్ కార్యాలయం మీడియా రూమ్ దగ్గర అనారోగ్యానికి గురై ఇన్ఫెక్షన్కు గురైన సీనియర్ జర్నలిస్ట్ ఓబులేష్ తన కాలును డాక్టర్లు తొలగించడంతో హార్దికంగా ఇబ్బందులు పడుతున్న ఓబులేసుకు నగరూరు రాఘవేంద్ర జర్నలిస్టులు కలిసి 13 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ దేవుళ్ళను ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు గొప్పవని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ పథకాలు జర్నలిస్టులకు అందడంలో ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి, శ్రీనాథ్ రెడ్డి, రామన్న, సురేష్, రాము నందకిషోర్, మధు, మున్నా, శ్రీనివాసులు, చిన్నయ్య రామకృష్ణ, జయ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా హృదయ రాజు ఏకగ్రీవ ఎన్నిక



ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.హృదయరాజు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని మిడుతూరు మండలం, కలబందపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జి. హృదయ రాజు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా బుధవారం నాడు కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. మాధవస్వామి, నగిరి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హృదయరాజు రాష్ట్ర ప్రధాన బాధ్యులుగా ఏడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని వారన్నారు. ఏపీ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ గా కూడా ఉద్యోగ ఉపాధ్యాయ ఉద్యమ పోరాటాలలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఈ సందర్భంగా నంద్యాల జిల్లా శాఖ పక్షాన వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా నుండి ఎం. మధుసూదన్ రావు గారిని అలాగే రాష్ట్ర అకడమిక్ కమిటీ సభ్యులుగా కె. సాంబశివుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరికి నంద్యాల జిల్లా శాఖ పక్షాన అభినందనలు తెలిపారు.అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర కౌన్సిలర్లు బత్తిన రవికుమార్, ఎస్. మహబూబ్ బాషా, ఆర్. జయరాం, గోవింద నాయక్ నంద్యాల జిల్లా నాయకులు మల్లెల పుల్లయ్య, ఆవుల మునిస్వామి, ఎం. పవన్ కుమార్, మానపాటి రవి, నగిరి వెంకటేశ్వర్లు, టీ. గోపాల్ రావు, మద్దిలేటి, బాలస్వామి, ప్రతాపరెడ్డి, నరసింహులు, వి.సుబ్బరాయుడు, రామాంజనేయులు, లింగమయ్య, పోలియా నాయక్, రామకృష్ణ పాల్గొన్నారు.



ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికైన జి. హృదయ రాజుని అభినందిస్తున్న నంద్యాల జిల్లా శాఖ నాయకులు

### ఆళ్లగడ్డలో ఘనంగా ప్రారంభమైన

# ఆర్.ఆర్ క్రికెట్ టాలెంట్ లీగ్ పోటీలు

## ప్రారంభించిన డాక్టర్ రాంగోపాల్ రెడ్డి, డాక్టర్ ఏ వి ఆర్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో సోమల రమణారెడ్డి ఆర్ఆర్ అకాడమీ వారి ఆధ్వర్యంలో బుధవారం క్రికెట్ టాలెంట్ లీగ్ పోటీలను డాక్టర్.రామ గోపాల్ రెడ్డి,ఆర్ఆర్ అకాడమీ సెక్రటరీ ఏవి రామసుబ్రహ్మణ్యం , జాయింట్ సెక్రెటరీ భువన శేఖర్, సీనియర్ క్రీడాకారుడు, రామకృష్ణ, లక్ష్మణ్ ఏ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డలో సోముల రమణారెడ్డి పేరు మీద ఆర్ఆర్ అకాడమీనీ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ వి ఎన్ హరి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఎం. సుజాత రెడ్డి, వంశీధర్ రెడ్డి, టి వినోద్ ప్రారంభించడం జరిగినదన్నారు. ఆళ్లగడ్డలో క్రీడలను అభివృద్ధి చేయడమే ఆర్ ఆర్ అకాడమీ యొక్క ముఖ్య ఉద్దేశం అని వారు అన్నారు. డాక్టర్ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో క్రికెట్ అంటే, సోముల రమణారెడ్డి, రమణారెడ్డి అంటే క్రికెట్ అని గత 60 సంవత్సరాల నుంచి క్రీడా కారులలో అన్న లేనప్పటికీ , అన్న క్రీడాకారుల హృదయాల్లో ఇంకా జీవిస్తూనే ఉన్నారన్నారు. భువన శేఖర్ మాట్లాడుతూ క్రీడలలో



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

పాల్గొనే వారికి రమణారెడ్డి దాతృత్వ హృదయంతో , సహాయ సహకారాలు అందించే వారనీ , వారిలో నేను ఒకడిని అని ఆయన చెప్పడం జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ ఆళ్లగడ్డలో రమణారెడ్డి అన్న క్రీడా పోషకులని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు అని అన్నారు. నంద్యాల వర్సెస్ ఆళ్లగడ్డ మ్యాచ్ కు టాస్ వేసి డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోచ్ సుబ్బరాయుడు, గౌస్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట దేవర ఉత్సవాలలో విరుపాక్షి



వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి ని సన్మానిస్తున్న నాయకులు

**ఆలూరు,హాలహర్వి,మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలం చింతకుంట గ్రామంలో కొలువైన కంచమ్మ,మదగమ్మ దేవతల దేవర ఉత్సవాలతో పాటు బళ్లారి జిల్లా మోకా నియోజకవర్గ పరిధిలోని బసర కోడు గ్రామంలో సుంకులమ్మ, మారెమ్మ దేవతల దేవర ఉత్సవాలలో ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి పాల్గొని అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవర ఉత్సవాలు గ్రామంలో కుల,మతాలకు అతీతంగా నిర్వహించుకుంటారని చుట్టూ పక్కల ప్రజలతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు కలుసుకునే కార్యక్రమం అని అన్నారు.ఈ సందర్భంగా చింతకుంట కంచమ్మ దేవాలయం పున నిర్మాణం కోసం 30 వేలు విరాళం అందించారు. అనంతరం మండల వైసీపీ నాయకులు హార్దగేరి శ్రీనివాసులు, బాలరాజు, మండల కన్వీనర్ రామిరెడ్డి, తిప్పారెడ్డి,లు వారికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఓబులేసు,లోకనాథ్,హనుమంతు రెడ్డి,రాముడు లు పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**నందికోట్కూరు, మేజర్‌న్యూస్ :** మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని మలేరియా జిల్లా అధికారి కామేశ్వరరావు అన్నారు. బుధవారం నందికోట్కూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు రెండు రోజుల ల్యాబ్ టెక్నిషియన్ల హాండ్స్ ఆన్ శిక్షణ కార్యక్రమం జిల్లా మలేరియా అధికారి వి. కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ రెండు రోజుల శిక్షణను ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మలేరియా రక్త పూతలు ఏవిధంగా సేకరించాలి ఎలా పరీక్షించాలి అని తెలుసుకొని మలేరియా వ్యాప్తిని అరికట్టుటలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. 2027వ సంవత్సరంలో మలేరియాను సమాజం నుంచి తొలగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అదే విధంగా మైక్రోస్కోప్ నందు మలేరియా పరాన్న జీవి ఏ విధంగా ఉండుందో పరీక్షించి తెలుసుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్లకు సూచించారు. అనంతరం సహాయ మలేరియా అధికారి జి. వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లాలో మూడవ బ్యాచ్



శిక్షణను పరిశీలిస్తున్న మలేరియా అధికారి కామేశ్వరరావు

15 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు ఈ హాండ్స్ ఆన్ శిక్షణ ఆవశ్యకతను, మైక్రోస్కోపు యొక్క భాగముల ఉపయోగములను గురించి, అవి పనిచేయు విధానం గురించి వివరించారు. రక్తపూతల సేకరణ, పరీక్షల గురించి, పరాన్నజీవి మరియు చికిత్స మొదలైన విషయముల గురించి ల్యాబ్ టెక్నీషియన్లకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి రామక్రిష్ణయ్య, ల్యాబ్ టెక్నీషియన్ కె. సుబ్బలక్ష్మయ్యలు పాల్గొని శిక్షణ ఇచ్చారు.

# జీవితాన్ని మార్చే ఆకు.. బొప్పాయి

## కాలేయం, కిడ్నీలు, గుండెను 70 ఏళ్లపాటు ఫిట్‌గా ఉంచే సంజీవిని

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** బొప్పాయి గుండె, పేగు సమస్యలను కూడా దూరం చేస్తుంది. బొప్పాయి మన శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాదు, వ్యాధుల నుండి మనలను రక్షించడంలో కూడా సహాయపడుతుంది.

**బొప్పాయి ఆకుల వల్ల కలిగే ప్రయోజనాలు...:** డెంగ్యూ వంటి వ్యాధుల చికిత్సలో బొప్పాయి ఆకుల రసం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది సర్వరోగ నివారిణిలా పనిచేస్తుంది. రక్తంలో ప్లేట్‌లెట్స్,ఆర్‌బిసిల మొత్తాన్ని పెంచుతుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్త ప్రసరణను వేగంగా మెరుగుపరుస్తుంది.బొప్పాయి ఆకుల్లో ఉండే యాంటీ ట్యూమర్ గుణాలు క్యాన్సర్ నివారణలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ లక్షణాలు కణితి పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. తద్వారా క్యాన్సర్ పెరుగుదలను నియంత్రిస్తాయి. బొప్పాయి ఆకు రసం గర్భాశయ, రొమ్ము, ప్రోస్టేట్, ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది.బొప్పాయి ఆకుల రసం కూడా మలబద్ధకం నుండి ఉపశమనానికి ఉపయోగపడుతుంది. ఎందుకంటే దీనిని భేదిమందు అని కూడా అంటారు. భేదిమందు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.బొప్పాయి ఆకు రసం శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. కాలేయం, మూత్రపిండాలు, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీనితో పాటు, ఇది మన హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.



**మహిళలకు ఎంతో ఉపయోగం :** పీరియడ్స్ సమయంలో స్త్రీలు బొప్పాయి తీసుకోవడం చాలా ముఖ్యం. బొప్పాయిలో ఉండే గుణాలు రుతుచక్రాన్ని సమానంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అదనంగా, ఇది ఋతుస్రావం సమయంలో కడుపు నొప్పిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**కంటి చూపు:** పండిన బొప్పాయిలో మంచి మొత్తంలో విటమిన్ ఎ, సి ఉన్నాయి. ఇది కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ విటమిన్లు తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. అంతే కాకుండా వయసు పెరిగే కొద్దీ వచ్చే వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తాయి. అందువల్ల, కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బొప్పాయిని క్రమం తప్పకుండా తీసుకోవడం చాలా ముఖ్యం.

**స్థూలకాయం:** బొప్పాయి తీసుకోవడం వల్ల స్థూలకాయాన్ని తగ్గించుకోవచ్చు. పండిన బొప్పాయిలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయిని కేవలం 10 రోజుల పాటు తీసుకోవడం ద్వారా, శరీరంలోని వ్యత్యాసం ఉంటుంది

**గుండె జబ్బులు:** బొప్పాయిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఎ, సి మరియు ఇ ఉంటాయి. ఈ ఆక్సిడెంట్ శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చేస్తుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది. ఇది కాకుండా, రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించే ఫైబర్ ఇందులో ఉంటుంది.

# కలలు మనసు కల్లోలం - 1

## నిద్రలో పీడకలలు? మానసిక అనారోగ్యానికి సంకేతం

కలల ప్రపంచం చాలా అద్భుతమైనది. కలలు జీవితానికి చాలా అవసరం. ఎందుకంటే మనకు తీరని కోరికలు ఏవైతే ఉంటాయో అవి కలల ద్వారా తీరుతుంటాయి.మనకు భవిష్యత్తులో జరగబోయే దానికి సంబంధించి కూడా కలలు వస్తాయి. కలలు ఎవరికైతే వస్తాయో వాళ్ళు ఆరోగ్యంగా ఉన్నట్టు. మనము నిద్రలో ఉండే సమయంలో బ్రెయిన్ మనకు కలలను ప్రాసెస్ చేస్తుంది. మన బ్రెయిన్ అత్యంత శక్తివంతమైనది. భవిష్యత్తులో ఎలా జీవించాలో, ఎలాంటి పరిస్థితులు ఉంటాయో, ఎలా జాగ్రత్త పడాలో కొన్నిసార్లు బ్రెయిన్ కలల ద్వారా మనకు తెలియజేస్తుంది. ఇది నాణేనానికి ఒక వైపు మాత్రమే.



**నిద్ర - కలలు**
వ్యక్తులలో నిద్ర 5 దశలుగా ఉంటుంది. మొదటి దశలో కళ్ళు మూస్తాము. రెండో దశలో మన కళ్ళ కదలిక ఆగిపోతుంది. మూడవ దశలో మెల్లగా గాఢ నిద్రలోకి జారుకుంటాం. నాలుగో దశలో గాఢనిద్రలో ఉంటాం. ఐదో దశను రాపిడ్ ఐ మూవ్‌మెంట్ స్టేజ్ అంటారు. ఈ దశలోనే మనకు కలలు వస్తాయి.

**కలలు రకాలు:** సాధారణ కలలు: ఇవి ప్రతి రోజూ వస్తుంటాయి
యవ్వన కలలు:యవ్వనంలో ఎక్కువగా వస్తాయి. నిద్రపోయే ముందు ఎలాంటి కలలు రావాలనుకుంటే అలాంటి కలు రావడం జరుగుతుంది. ఈ కలలు చాలా వాస్తవ పరిస్తితులకు దగ్గరగా ఉంటాయి.

**సందర్శన కలలు:** చనిపోయిన మన ఆత్మీయులు కలలో కనిపించడాన్ని సందర్శన కలలు అంటారు. సాధారణంగా వారు మనకు శుభవార్తలు చెప్పడానికి లేదా రాబోయే ప్రమాదాల గురించి హెచ్చరించడానికి అప్పుడప్పుడూ కలలోకి వస్తుంటారని ఆధ్యాత్మిక వేత్తలు భావిస్తారు.

**పగటి కలలు:** వ్యక్తులు కల్పితంగా ఊహించడంతో పగటి కలలు కంటారు. పగటి కలలు జీవితానికి చాలా సంతోషాన్ని ఇస్తాయి. ఫాంటసీ లో ఉండటం మూలంగా వారికి తీరని కోరికలు తీరుతాయి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చు మంచి అనుభూతి పొందటానికి ఉపయోగపడుతుంది. ప్రతి ఒక్కరూ అవసరం బట్టి ఈ ఫాంటసీలో జీవిస్తారు. ఇటువంటి ఫాంటసీ వలన మనిషి యొక్క ఆలోచన శక్తి కూడా పెరుగుతుంది. పగటి కలలతో లాభం ఎంతో నష్టం అంతే ఉంటుంది.

**భ్రాంతి:** భ్రాంతి అంటే ఉన్నది లేనట్టుగా లేనిది ఉన్నట్టుగా ఊహించడం. యువకులు అమ్మాయిల పట్ల ఊహించుకోవడం. దీనిని మతి భ్రమణం అని కూడా అంటారు. ప్రతి ఒక్కరూ భ్రాంతి తో వారి మనసులో సంతోషంగా విహరిస్తూ ఉంటారు. ఇది ఒక ఊహాత్మక అనుభవం. మన యొక్క భ్రాంతి కూడా కొన్నిసార్లు కలల రూపంలో వస్తాయి.
భ్రమ: కళ్ళు పంపే సమాచారాన్ని మన మెదడు తప్పుగా అర్థం చేసుకోవడమే భ్రమ అంటారు. ఈ భ్రమలు కూడా కలల రూపంలో వస్తాయి.ఈ భ్రమలే మాయగా అనిపిస్తాయి. మనలో చాలామంది భ్రమలతో జీవించేస్తుంటారు.

**పీడ కలలు (నైట్ మేరేస్):** కొన్ని సార్లు భయంకరమైన కలలు రావడం జరుగుతుంది. ఎవరిలో ఐతే ఆందోళన, అలజడి, ఆత్రుత, కొత్త పరిణామాలు సంభవించడం, నెగిటివ్ గా ఆలోచించడం జరుగుతుందో వారికి ఇలాంటి కలలు వస్తుంటాయి. ఇలాంటి కలలను తప్పించుకోవాలంటే ఒత్తిడి రహిత పరిస్తితులను సృష్టించుకోవాలి. పాజిటివ్ ఆలోచనలును అభివృద్ధి చేసుకోవాలి. కుటుంబంతో, ఫ్రెండ్స్ తో ఎక్కువ సమయం గడపడం వలన పీడకలలకు దూరంగా ఉండవచ్చు. భయంకరమైన పీడ కలలు వచ్చినప్పుడు నిద్రలో ఏడవడం సాధారణం. కానీ పదే పదే అదే జరిగితే మానసిక అనారోగ్యానికి సంకేతం. కన్నీళ్లతో మేల్కొనడం శక్తిని హరించడమే కాకుండా, సాధారణ జీవితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

**నిద్రలో ఏడవడానికి ప్రధాన కారణాలు పీడ కలలు:** కన్నీళ్లతో లేచేందుకు ఒక కారణం పీడకలలు. ఇవి బాధాకరమైన, ఆత్రుత లేదా భయపెట్టే అంశాలను కలిగి ఉంటాయి. మానసిక ఒత్తిడిని పెంచుతాయి. మెంటల్ హెల్త్ ఇష్యూస్ కు దారితీస్తాయి.

**మానసిక గాయం:** ప్రస్తుతం లేదా గతంలో మానసిక గాయానికి గురైన వ్యక్తులు అణచివేయబడిన భావోద్వేగాలకు చిహ్నంగా ఏడుస్తూ మేల్కొంటారు. ఈ పరిస్థితి నుంచి బయట పడాలంటే సైకాలజిస్టుల సహాయం తప్పనిసర్

**సన్నిహిత వ్యక్తి మరణం:** ప్రియమైన వ్యక్తిని కోల్పోవడం వలన కలిగే ఆలో చనలు నిద్రలో కన్నీళ్లు పెట్టుకునేందుకు మరో కారణం. ఇది మానసిక ఆరోగ్యంపై భారీ ప్రభావాన్ని చూపుతుంది.

**డిప్రెషన్:** దీర్ఘకాలిక ఆందోళన విచారంతో కూడిన కలలకు దారితీస్తుంది. విద్రపోతున్నప్పుడు మానసిక క్షోభను సృష్టిస్తుంది. దీనిని నిరంతర మానసిక ఆరోగ్య సమస్యలకు సంకేతంగా పరిగణించాలి.

**భావోద్వేగాల బ్యాలన్స్ :** కొందరు పగటి పూట తమ ఎమోషన్స్ ను అణచివేస్తారు. ఈ ఎఫెక్ట్ రాత్రి సమయంలో పడొచ్చు. ఇలా నిదలో కార్చే కన్నీటితో లేవడం.. మన సులోని భావాలను బయట పెట్టాల్సిన అవ సరాన్ని సూచిస్తుంది. అధిక స్థాయి ఒత్తిడి అంతరాయం కలిగించే నిద్ర విధానాలకు కారణమవుతాయి. స్ట్రెస్ వల్ల కలిగే మానసిక ప్రభావం కారణంగా ఏడుస్తూ మేల్కొంటారు.

**మందులు:** కొన్ని మందులు నిద్ర సంబంధిత భావోద్వేగ సమ స్యలను కలిగిస్తాయి. అందుకే మెడిసిన్ ఉప యోగించే ముందు దాని వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసుకోవాలి.

**బై పోలార్ డిజార్డర్ :** విచారం అనేది బైపోలార్ డిజార్డర్ లక్షణం. విపరీతమైన మూడ్ ప్రక్చువేషన్స్ నిద్రలో ఏడుపుకు దారితీస్తాయి.
స్లీప్ అప్నియా: స్లీప్ అప్నియా, ఇన్సోమ్నియా, రెస్ట్లె లెగ్స్ సింద్రోమ్ నిద్ర రుగ్మతలకు కొన్ని ఉదాహ రణలు. ఇవి స్లీప్ సైకిల్ కు భంగం కలిగించవచ్చు. మేల్కొన్నప్పుడు మానసిక వేదనను కలిగిస్తాయి.

**ఆరోగ్యకరమైన నిద్రకు చిట్కాలు:** రాత్రి పూట తీసుకునే ఆహారం నిద్రా సమయం కంటే రెండుగంటల ముందుగా తీసుకోవాలి. మనం పడుకొనే సమయం వరకు ఆహారం సగం జీర్ణం కావాలి. నిద్ర పోవాలనే సమయానికంటే అరగంట ముందుగానే ఎలక్ట్రానిక్/స మాచార ఉపకరణాలకు (టీవీ, కంప్యూటర్, టాబ్, మొబైల్) ముఖ్యముగా సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి. ఈ సమయంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయ సన్నిహితులతో గడపాలి. నిద్రకు ముందు కొంత సమయంపాటు కళ్ళు మూసుకొని ముగ్ధ మనోహరమైన దృశ్యాన్ని ఊహించుకోవాలి. నిద్రకు ఉపక్రమించే ముందు మొబైల్ ఫోన్లు స్విచాఫ్ చేయాలి. ప్రతీ రోజూ ఒకేవేళకి నిద్రపొవడం అలవాటు చేసుకోవాలి. నిద్రలేమి సమస్యకు నిద్రమాత్రలు పరిష్కారం కాదని, ఆలోచనా విధానంలో మార్పుతోనే పరిష్కారం సాధ్యం. సహజ సిద్ధంగా లభించే నిద్రను ఆస్వాధించండి. చక్కటి ఆరోగ్యంతో జీవించండి. నిద్రలేమి సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే దగ్గరలోని సైకాలజిస్ట్ ద్వారా కాగ్నిటివ్ బిహేవియరల్ థెరఫీ (సి.బి.టి.) చికిత్స ద్వారా నిద్రలేమి సమస్యను అధిగమించవచ్చు.

డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి
జాతీయ అధ్యక్షుడు
అసోసియేషన్ ఆఫ్ రిహాబిలిటేషన్
సైకాలజిస్ట్ అండ్ ప్రొఫెషనల్స్ ఇండియా
970393532



## ఈవారం కథ

### మోసం

కృష్ణా పురం అనే ఊరిలో చాలా తక్కువ మంది విద్యావేత్తలు, వాళ్ళు ఊరు విడిచి పట్నం లో కాపురం పెట్టారు. ఇక ఉన్న కొద్ది మంది రైతులకు అక్షర జ్ఞానం లేదు. ఏది చెప్పినా నమ్మే రకం. ఆ ఊరి లో శివయ్య కుమారుడు కుమార్ పట్నం లో డిగ్రీ చదువుతున్నాడు. ముందు నుంచి కుమార్ జనవిజ్ఞాన వేదికలో సభ్యుడిగా ఉంటూ బాబాలు, స్వాములు చేసే మోసాలు, అవి గుడ్డి గా నమ్మి ఎంతోమంది ప్రజలు నమ్మి మొసపోయే వారిని చైతన్యం చేసేవాడు.

కృష్ణాపురంలో ఉగాది బాగా జరుగుతుంది. ఎక్కడ నుంచో వివిధ వ్యవసాయపు పని ముట్లు తెచ్చి అమ్ముతుంటారు. వినోద ప్రదర్శనలు మాములే. ఆ ఊరికి అడుగుపెట్టాడు ఓ బాబా నుదుట పెద్దబొట్టు, గుబురు గడ్డం, కాషాయ వస్త్రాలు ధరించి వచ్చి రాని జ్యోతిష్కమ్ చెప్పి డబ్బు గడించే వాడు. పండుగ వెళ్ళిన ఆ బాబా వెళ్ళలేదు. తన దగ్గరకు వచ్చే వాళ్లకు“మీ ఊళ్ళో చెరుపు ఉంది, ఓ రెండు వేలు ప్రతి ఒక్కరు ఇచ్చుకుంటే పోతుంది “అనే వాడు. ప్రజలు భయపడి “అదేదో మీరే వెళ్లగొట్టండి “అనేవారు భయంగా. అతను గడ్డం సవరించుకుని “నేను ఇప్పుడు ఓ టెంకాయ కొడతా అందులో నుంచి పూలు, పసుపు, కుంకుమ వస్తే చెరుపు పోయినట్లు “అన్నాడు. ప్రజలు చేతులు కట్టుకుని “అలాగే స్వాములు “అన్నారు. అతను ముందే సిద్ధం చేసుకున్న టెంకాయ పగుల కొట్టాడు. ఆచ్చర్యం టెంకాయలో పూలు, పసుపు, కుంకుమ వచ్చేసరికి “దండాలు స్వాములు “అని అందరూ సాష్టాంగ నమస్కారాలు చేశారు. ప్రతి ఒక్కరితో రెండు వేలు వసూలు చేశాడు. ఇలా అతని వ్యాపారం బాగా సాగటం అమాయక ప్రజలు మోసపోవటం జరుగుతోంది. ఇది కుమార్ కు తెలిసింది. వెంటనే తన ఊరికి బయలుదేరాడు. ఒక వేప చెట్టు కింద ఆ బాబా ఏదో చెబుతుంటే ఆసక్తి గా వింటున్నారు ప్రజలు,ప్రక్కనే నక్కి వింటున్నాడు కుమార్.”మీ పంటలు బాగా పండాలి అంటే ఒక్కొక్కరు ఐదు వేలు ఇవ్వాలి, ఇక మీ చేలో బంగారమే “అన్నాడు. అందరూ డబ్బులు బాబా ముందు పెట్టి నమస్కారం చేసుకుంటున్నారు. శివయ్య డబ్బు ఇవ్వలేదని గ్రహించాడు బాబా వెంటనే ఓ టెంకాయ కొట్టాడు. అందులో ఏమి లేవు.”చూశారా మీలో ఒకరు డబ్బు ఇవ్వలేదు అందుకనే టెంకాయలో పూలు, పసుపు, కుంకుమ లేవు. ఆ వ్యక్తి డబ్బు ఇస్తే మరో టెంకాయలో అన్నీ ఉంటాయి “అనగానే శివయ్య చేతులు కట్టుకుని “నా దగ్గర లేవు స్వామి “అన్నాడు. “లేకపోతే ఏం రేపు ఇవ్వు “అని టెంకాయ కొట్టాడు. దానిలో పూలు వచ్చేసరికి “నీ మాట నమ్మకం కలిగింది, రేపు డబ్బు ఇవ్వు నీ చేలో బంగారమే “అన్నాడు. అది చూసి కుమార్ తన తండ్రి మోసపోకూడదు, ఆ మాటకు వస్తే ఊరి ప్రజలు ఎవ్వరూ మోసపోకూడదు అనుకుని, ఎంత మోసం చేస్తున్నాడు అమాయక ప్రజలను ఓ ఉపాయం ఆలోచించి తండ్రిని, ఊరి ప్రజలను వెంట బెట్టుకుని బాబా దగ్గరకు వెళ్ళాడు. “ఐదు వేలు తెచ్చావా “అన్నాడు. శివయ్య తల ఊపి “ఇదిగో స్వామి “అంటూ చేతిలో పెట్టాడు. కుమార్ తన దగ్గర ఉన్న టెంకాయ చూపించి “ఇది కొట్టండి “అన్నాడు. “అందులో ఏముందిరా, ఇది చూడు మహోత్తు గలది అని తన దగ్గర ఉన్న టెంకాయ కొట్టాడు. అందులో పూలు వచ్చేసరికి బిగ్గరగా నవ్వాడు. కుమార్ తన సంచి లో నుంచి మరో టెంకాయ తీసి “స్వామి నేను కూడా ఇందులో పూలు తెప్పిస్తాను అని ఏవో మంత్రాలు చదువుతున్నట్లు నటించ సాగాడు. “అందులో ఏముంటుందిరా నీళ్ళు తప్పా “అని గడ్డం సవరించుకున్నాడు. “ చూడు స్వామి ఇందులో పూలు వస్తే ఈ ఊరు విడిచి, వాళ్ళ దగ్గర తీసుకున్న డబ్బు నువ్వు ఇవ్వాలి టెంకాయలో పూలు రాకపోతే ఈ ప్రజలే నీకు రెట్టింపు డబ్బులు ఇస్తారు “అని “జై మంత్రకాళి “ అంటూ టెంకాయ కొట్టాడు. అది చూసి ఊరి ప్రజలు అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. బాబా మోములో నెత్తురు చుక్క లేదు. కుమార్ ఆ దొంగ స్వామి జుట్టు పట్టుకుని “ఇంత కాలం మీ అమాయకత్వం తో మిమ్ముసు దోచుకున్నాడు. టెంకాయలో మనం కూడా పూలు, పసుపు, కుంకుమ తెప్పించవచ్చు, అనగానే ప్రజలందరూ ఎలాగ అని గుస, గుస లాడుకుంటున్నారు. “ఇదిగో చూడండి అని ఓ టెంకాయను ప్రాక్టీకల్ గా చేసి చూపించాడు. ప్రజలందరూ నోరువెళ్లబెట్టారు. ఆ నకిలీ స్వామిని పోలీసులకు అప్పగించారు.”ఇంకెప్పుడు ఇటువంటి మోసాలకు గురి కాకండి, మంత్రాలకు చింతకాయలు రాలవు. ఎక్కడా మోసపోవద్దు. మన కష్టాన్ని మనం నమ్ముకోవాలి “అన్నాడు. ఆరోజు నుంచి అందరూ కష్టపడి వారి చేలలో మంచి పంటలు పండించారు.

-కనుమ ఎల్లారెడ్డి, ,93915 23027.

# మధుమేహమున్నవారు ఉదయానే ఇవి తాగితే మంచిది

డయాబెటిస్తో ఇబ్బంది పడేవారికి ఎలాంటి ఫుడ్స్, డ్రింక్స్ తీసుకోవాలన్నా భయమే. ఎందుకంటే అవి ఎక్కడ రక్తంలోని చక్కెర స్థాయిలు పెంచేస్తాయేమో అని భయం ఉంటుంది. అయితే కొన్ని డ్రింక్స్తో బ్లడ్లోని షుగర్ లెవెల్స్ను కంట్రోల్ చేయవచ్చు అంటున్నారు. కానీ ఖాళీ కడుపుతోనే వాటిని తీసుకోవాలట. అయితే ఈ డ్రింక్స్ కేవలం మధుమేహమున్నవారే కాదు.. మధుమేహం రాకూడదనుకునేవారు కూడా తీసుకోవచ్చు. ఎందుకంటే ఇవి ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. ఆరోగ్య ప్రయోజనాల కోసం మీరు ఎలాంటి డ్రింక్స్ తీసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.



**నిమ్మకాయతో..**

ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో.. నిమ్మరసం పిండి పరగడుపునే తాగాలి. ఈ డ్రింక్స్ శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. అంతేకాకుండా బరువు నిర్వహణలో హెల్ప్ అవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

**మెంతి నీరు**

మెంతి గింజల్లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెరను నియంత్రించడంలో సహాయం చేస్తుంది. కాబట్టి మీరు రాత్రి పడుకునే ముందు.. మెంతి గింజలను నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే ఆ నీటిని తాగవచ్చు.

**ఉసిరి రసం**

ఇండియన్ గూస్ బెర్రీలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెరను కంట్రోల్ చేస్తుంది. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది రెండు రకాలుగా పనికి వస్తుంది. కాబట్టి ఉసిరికాయలను మిక్సీ చేసి.. వాటి రసాన్ని షాట్గా తీసుకోవచ్చు.

**కాకరకాయ రసం**

షుగర్ పేషంట్లకు కాకరకాయ ఓ వరమని చెప్పవచ్చు. కాకరకాయలో ఇన్సులిన్ చర్యను అనుకరించే సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. కాబట్టి కాకరకాయ రసాన్ని ఉదయాన్నే తీసుకుంటే చాలా ప్రభావవంతంగా ఉంటుంది.

**కలబంద**

ప్రతి ఇంట్లో ఉండే కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. చర్మ సంరక్షణకు, గాయలను దూరం చేయడానికి సహాయం చేస్తుంది. పైగా దీనిలో హైపోగ్లైసీమిక్ ప్రభావాలు కూడా ఉన్నాయి. కాబట్టి దీనిని ఖాళీ కడుపుతో తాగితే మంచిది. ఇది రక్తంలోని చక్కెరను నియంత్రించడంలో సహాయం చేస్తుంది.

**తులసి టీ**

హిందువులు పవిత్రంగా భావించే తులసితో ఎన్ని ఆరోగ్యప్రయోజనాలు ఉన్నాయో తెలుసా? ఇవి యాంటీ డయాబెటిక్ లక్షణాలు కలిగి ఉన్నాయి. కాబట్టి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేయడం కోసం తాజా తులసి ఆకులతో టీని తయారు చేసుకోవచ్చు. ఇది రెగ్యూలర్గా తీసుకుంటే చాలామంచిది.

**దాల్చిన చెక్క టీ**

దాల్చిన చెక్క శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. కాబట్టి దాల్చిన చెక్కలను నీటిలో వేసి మరిగించి టీగా తయారు చేసుకోవచ్చు. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్లో ఉంటాయి.

ఈ డ్రింక్స్ని ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచి ప్రభావాలు పొందవచ్చు. అందుకే ఉదయాన్నే పరగడుపున తీసుకోవాలి అంటున్నారు. ఇవి మధుమేహాన్ని కంట్రోల్ చేయడమే కాకుండా.. పోషకాలను, వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే ఇవి ఎంత మంచివైనా.. మీరు ఉపయోగించాలి, తాగాలి అనుకున్నప్పుడు కచ్చితంగా వైద్యుని సలహా తీసుకోవాలి.

# ఆలయాల నీడ ఇళ్లపై పడితే ఏమవుతుంది!

దేవాలయం అంటేనే పవిత్రమైన స్థలం. దేవుడి సన్నిధిలో అడుగుపెట్టగానే ఓ తన్మయత్వానికి లోనవుతారు భక్తులు. ఎందుకంటే శాస్త్రబద్ధంగా నిర్మించిన ఆలయంలో ఓ శక్తి కేంద్రీకృతమై ఉంటుంది. నిత్యం పూజలు, హోమాలు, యాగాలు జరుగుతుండడంతో అక్కడ పాజిటివ్ ఎనర్జీ నిండి ఉంటుంది. అందుకే ఆలయంలో అడుగుపెట్టేవారు పవిత్రంగా ఉండాలని సూచిస్తారు. మరి మొత్తం పాజిటివ్ ఎనర్జీ ఉన్నప్పుడు ఆ సమీపంలో ఉన్నవారందరికీ మంచి జరగాలి కదా? మరి ఆలయాల సమీపంలో ఇళ్లు ఉండకూడదని ఎందుకంటారు? ఆలయాల నీడ పడితే మంచిది కాదని చెబుతారెందుకు? ఇందులో నిజమెంత? వాస్తు శాస్త్ర పండితులు ఏమంటున్నారు?




**ఆలయానికి 200 అడుగుల దూరంలో...**

ఆలయం నీడ పడే ఇంట్లో సుఖసంతోషాలు, మనశ్శాంతి ఉండదంటారు వాస్తు నిపుణులు. ఆ ఇంట్లో నిత్యం ఏదో విషయంపై వివాదాలు జరుగుతూనే ఉంటాయి. అందుకే ఆలయానికి మరీ దగ్గరగా కాకుండా కనీసం 200 అడుగుల దూరంలో ఇల్లు ఉండేలా చూసుకుంటే మంచిది. ఇంటికి, గుడికి ఉండే దూరాన్ని గర్భ గుడిలో మూల విరాట్టు విగ్రహం నుంచి పరిగణలోకి తీసుకోవాలి

**ఆలయానికో నియమం**

వాస్తు శాస్త్రం ప్రకారం శివాలయాలకు ఇళ్లు వెనుకవైపు..శ్రీ మహావిష్ణువు ఆలయాలకు ముందువైపు ఇళ్లు ఉండొచ్చు. శివాలయానికి దగ్గరలో ఉంటే శత్రు భయం, విష్ణు ఆలయానికి దగ్గరలో ఉంటే ఇంట్లో డబ్బు నిలవదంటారు. ఇక అమ్మవారి ఆలయానికి దగ్గర్లో ఉంటే ఆ శక్తి కారణంగా ఆ ఇంట్లోని వారు ఎవరూ వృద్ధి చెందరు, ఏ కార్యక్రమంలోనూ పురోగతి సాధించరు. విఘ్నాలు తొలగించే వినాయకుని ఆలయం ఇంటికి ఉత్తరం, వాయువ్యం వైపు ఉంటే ఈ ఇంట్లో ఉండేవారికి ధన నష్టం, అవమానాలు ఎదురవుతాయి. వృధా ఖర్చులు పెరుగుతాయి.

**ధ్వజస్తంభం నీడ పడకూడదు**

ఇంటిపై ధ్వజస్తంభం నీడ కూడా పడకూడదంటారు. దేవుడి ధ్వజం శక్తి సంపన్నం, ఉగ్రరూపం అందుకే ధ్వజస్తంభం ధ్వజం దేవుడి వైపు తిరిగి ఉంటుంది. అందుకే పూర్వకాలంలో పర్వతాలు, నదీతీరంలో మాత్రమే దేవాలయాలు ఉండేవి.

**ఇప్పటికే ఆలయాల సమీపంలో ఉన్నవారి పరిస్థితి ఏంటి?**

ఆలయాల సమీపంలో ఉన్నవారంతా భయపడాల్సిన అవసరం లేదు. మీ ఇల్లు డైరెక్షన్ ఎటువైపు ఉందో చూసుకోండి. ఆ ఇంట్లోకి వెళ్లినప్పటి నుంచీ ఎలా ఉన్నారో గమనించండి...అవసరం అయితే నిపుణులైన వాస్తు నిపుణులను పిలిచి చూపించి..వారి సూచనల మేరకు మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే చేసుకుంటే సరిపోతుంది.

**మరో వాదన ఇదే!**

ఆగమశాస్త్ర ప్రకారం సంప్రదాయ బద్ధంగా ఆలయాన్ని నిర్మిస్తారు. బీజాక్షరాలతో కూడిన దేవతా యంత్రాన్ని, అత్యంత పవిత్రమైన విగ్రహాన్ని గుళ్లో ప్రతిష్ఠిస్తారు. ఆలయాల్లో నిత్యం అర్చనలు, అభిషేకాలు జరుగుతాయి. కానీ ఇళ్లలో అలాకాదు.. అప్పుడప్పుడు అశుభ కార్యాలు జరుగుతాయి, ఆడపిల్లలకు నెలా నెలా ఇబ్బందులుంటాయి. ఆ ప్రభావం గుడికొచ్చే భక్తులపై పడొద్దనే ఉద్దేశం కూడా అయి ఉండొచ్చంటారు మరికొందరు పండితులు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## నిబంధనల ప్రకారం

# కౌంటింగ్ ప్రక్రియను నిర్వహిస్తాం

### జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన





**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జూన్ 4వ తేదిన ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియను నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ కు వివరించారు. బుధవారం ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమీషన్ కార్యాలయం నుండి ఎన్నికల కౌంటింగ్, భద్రతా ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ కౌంటింగ్ రోజున ఎటువంటి హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా కౌంటింగ్ ప్రక్రియను విజయ వంతంగా పూర్తి చేయాలని అన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అర్ఓ డా.జి.సృజన ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై వివరిస్తూ మొత్తం 8 నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియ కోసం రాయలసీమ యూనివర్సిటీలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం అవసరమైనవన్ని సిద్ధంగా ఉంచుకోవడం జరిగిందన్నారు. కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బందిని గుర్తించి ర్యాండమైజ్ చేసి వారికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పూర్తి స్థాయిలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేశామని, మొబైల్ డిపాజిట్ కౌంటర్స్ ప్రతి నియోజకవర్గం వారీగా ఏర్పాటు చేశామని, విద్యుత్ అంతరాయం లేకుండా బ్యాక్ అప్ జనరేటర్స్ కూడా ఏర్పాటు చేసుకున్నా మన్నారు. అదే విధంగా అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నారన్నారు. కౌంటింగ్ రోజున సా.5:30 గం.లకు అన్ని నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటా మన్నారు. అదే విధంగా పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల రాజకీయ పార్టీ ప్రతినిధులకు కూడా కౌంటింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించచడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లపై వివరిస్తూ కౌంటింగ్ రోజున ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక ప్రదేశాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 65 కాటన్ సెర్చ్ ఆపరేషన్స్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా అంతర్రాష్ట్ర సరిహద్దు, జిల్లా సరిహద్దు ప్రాంతంలో కూడా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ముగిసేలా అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, నియోజకవర్గాల నోడల్ అధికారులతో మాట్లాడుతూ ఎవరైతే సిబ్బంది కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్నారో వారు మాత్రమే ఉండాలని, మిగతా సిబ్బంది లైబ్రరీ బ్లాక్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు ముందుగా ఎస్పీకి అందజేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర ఎటువంటి ఫిజికల్ అరేంజ్మెంట్స్ పెండింగ్ లో ఉన్నా ఈరోజు పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాణ్యం, కర్నూలు అర్ఓలు నారపురెడ్డి మౌర్య, భార్గవ తేజ ఆదోని రిటర్నింగ్ అధికారి శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, కోడుమూరు అర్ఓ శేషిరెడ్డి, పత్తికొండ ఆర్ఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు అర్ఓ అధికారి చిరంజీవి, మంత్రాలయం అర్ఓ మురళీ, ఆలూరు అర్ ఓ రాము నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, ఏపిఐఐసి జెడ్ఎం సోమశేఖర్ రెడ్డి, హౌసింగ్ పిడి సిద్దలింగమూర్తి, మైనారిటీ సంక్షేమ అధికారి సునీల్ ఖన్నా, మెప్మా పిడి నాగశివలీల, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన విక్రయదారుల తనిఖీ



తనిఖీలు నిర్వహిస్తున్న హేమ సుందర్‌రెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల మండలంలోని విత్తన దుకాణాలను ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయులు, గడివేముల మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్‌రెడ్డి జిల్లా అంతర్గత విత్తన తనిఖీలలో భాగంగా బుధవారం నాడు గడివేములలో విత్తన కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఇందులో మొక్కజొన్న, కంది, పత్తి, విత్తనాలకు సంబంధించి స్టాకు బోర్డు, బిల్లులు, స్టాక్ రిజిస్టర్స్ అన్ని పరిశీలించారు. తదుపరి విత్తన విక్రయదారులు విధిగా పాటించవలసిన నియమాలను తెలియజేశారు. స్టాక్‌బోర్డు, ధరల పట్టిక సూచిని రైతులకు కనబడేటట్లుగా ఉంచాలని మరియు నిల్వలను విక్రయానికి ముందు ఏవోకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రతి రైతు విత్తనం కొనుగోలుకు ముందు విధిగా లైసెన్సు పొందినటువంటి విత్తన షాపు నందు మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసి రశీదును మరియు ఖాళీ సంచిని కూడా పంట నిమిత్తం భద్రపరచుకోవాలని ఇంకా ఏదైనా అనుమానాలు ఉంటే మండల వ్యవసాయాధికారి హేమ సుందర్‌రెడ్డిని సంప్రదించాలని కోరారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు

### ఆళ్ళగడ్డ వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్‌రెడ్డి



విత్తనాలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** ఫర్టిలైజర్స్, రసాయనిక ఎరువుల దుకాణ దారులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే శాఖపరమైన కఠినచర్యలు తీసుకుంటామని ఆళ్ళగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు రామ్మోహన్‌రెడ్డి అన్నారు. అంతర్గత తనిఖీలలో భాగంగా బుధవారం పట్టణంలోని విత్తనాలను విక్రయించే బాలాజీ సీడ్స్, న్యూ సాయినాథ్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్, రైతుమిత్ర ఫర్టిలైజర్స్, శ్రీవిజయ స్టోర్స్ షాపులను ఆళ్ళగడ్డ వ్యవసాయ సలహ సంచాలకులు రామ్మోహన్‌రెడ్డి, డోన్ ఏడిఎ అశోక్‌వర్ధన్‌రెడ్డి, వ్యవసాయ అధికారి అబ్దుల్‌షఫిలతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపులలోని రికార్డులను, కంపెనీల ఇన్వాయిస్‌లు, బిల్లులను పరిశీలించారు. ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువగా ధరకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా, విత్తన చట్టం 1966 ప్రకారం శిక్షకు అర్హులతో పాటు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

## బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించండి

### - కలెక్టర్ కె. శ్రీనివాసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** బాల కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి జూన్ 30 నాటికి నంద్యాల జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ట్రాన్స్ పోర్టు కమిటి సమావేశం జరిగింది. జిల్లా ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మికుల హక్కులను కాపాడుతూ జూన్ 30 నాటికి నంద్యాల జిల్లాను బాల కార్మిక నిర్మూలన జిల్లాగా రూపొందించడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా బాల కార్మికుల నిర్మూలనపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు. బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై బాల కార్మిక నిర్మూలన చట్టం క్రింద కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి జాబితాను కార్మిక శాఖ సహాయ కమిషనర్‌కు అందజేయాలని డిఇఓను ఆదేశించారు. గుర్తించిన బాలల వయస్సు నిర్ధారణ చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని డిఎం అండ్ హెచ్‌ఓను ఆదేశించారు. అర్హులైన పిల్లలకు సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని సంక్షేమశాఖ డిడిని ఆదేశించారు. వీధి బాలలను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కుబడి రీతిలో కాకుండా బాలకార్మికుల కచ్చితమైన ప్రదేశాలను గుర్తించి సమాచారం ఇస్తే రిస్క్యూ బృందాలను పంపుతామన్నారు. బాల కార్మిక సంక్షేమం కోసం జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటి సభ్యులు అంకిత భావంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో కార్మికశాఖ సహాయ కమిషనర్ బసురున్ని సా బేగం , డిఎం అండ్ హెచ్‌ఓ డా. వెంకట రమణ, సుధాకర్‌రెడ్డి, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్నూలులో సత్య షోరూం ప్రారంభం

**రూ. 20 వేల వస్తువులు కొనుగోలు చేస్తే ఉచితంగా బంగారం కాయిన్**

**సత్య ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్ రూ.50 వేలకే ఐఫోన్-13**

**ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి హాజరు**






**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలో సత్య ఏజెన్సీస్ సరికొత్తగా 21వ షోరూం నగర వాసులకు అందుబాటు లోకి తెచ్చినట్లు ఆ సంస్థ ఎండి జాన్సన్ పేర్కొన్నారు. బుధ వారం కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురుగా బైరెడ్డి కాంప్లెక్స్ నందు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి సత్య ఏజెన్సీస్ షోరూం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర హెడ్ సెంథిల్, సత్య ప్రాజెక్టు మేనేజర్ లిఖిత, ఆయా కంపెనీ ల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నగరవాసులకు ఓకే ప్రాంతంలో అన్ని రకాల గృహపకరణా లు అందుబాటు లోకి తెచ్చిన సంస్థ మన సత్య అని పేర్కొన్నారు. తద్వారా తగ్గింపు ధరలతో పాటు, సమయం వృధా కాకుండా ఉంచిందన్నారు. సత్య ఎండి జాన్సన్, మాట్లాడుతూ మాట్లా డుతూ ఐ ఫోన్ ప్రియుల కల సహకారం చేసుకోవా లంటే ఇప్పుడు మన సత్యలో ఐఫోన్-13 రూ.50 వేలకే ప్రారంభో త్సవ ప్రత్యేక ఆఫర్ గా ప్రకటించడం జరిగింది. అంతే కాకుండా గృహొపకరణ వస్తువులైన 32 ఇంచుల టీవీ మొదలుకొని ఫ్రిజ్ లు, వాషింగ్ మెషిన్, ఏసీ, మిక్సీలు, మొబైల్ యాక్సెసరీస్ కొనుగోలు దారులకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రూ.20 వేల విలువైన వస్తువులు కొనుగోలు ఉచితంగా బంగారం కాయిన్ పొందే అవకాశం మన సత్య కల్పిస్తుందని తెలపడానికి తనకెంతో గర్వంగా ఉందన్నారు. కొనుగోలుదారుల ముఖాల్లో చిరునవ్వులు చూడా లన్నదే మా అభిలాష అని జాన్సన్ పేర్కొన్నారు.

## ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు దాడులు

### - పెద్ద ఎత్తున విత్తనాలు సీజ్



ఎరువుల దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు దాడులు నిర్వహించినట్లు వ్యవసాయ శాఖ అధికారి ఆశోక్ కుమార్ రెడ్డి, సహాయ సంచాలకులు బాలవర్ధి రాజులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో పత్తి విత్తనాలు, మిరప విత్తనాలు అధిక రేట్లకు అమ్ముతున్నారనే సమాచారం రావడంతో శ్రీ దీప్తి ట్రేడర్స్‌లో రూ.34,85,082లు విలువ చేసే పత్తి, మిరప విత్తనాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. భువనేశ్వరి సీడ్స్ అండ్ పెస్టీ సైడ్స్, హైటెక్ అగ్రో ఏజెన్సీలో పత్తి విత్తనాలనమూనాలను సేకరించి ల్యాబ్‌కుపంపండం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, పత్తి విత్తనాలు అధికరేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 25హెచ్‌టి శ్యాంపుల్ కొరకు కిడ్స్ ఇవ్వడం జరిగింది. 25 రకాల విత్తనాలను అక్కడికక్కడే పరీక్షలు చేయడం జరిగిందన్నారు.